నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

CHANGE OF NAME

★I, NEARALLA MALLESHAM, S/o. KOMURAIAH, R/o. 2-12/2, Nandagiri, Pegadapally, Jagityal, TS changed my name as NERELLA MALLESHAM, S/o. KOMURAIAH
NT-324474

★I, THOTA RAJENDER, S/o. THOTA LAXMAN RAO, R/o. 2-10-1487, Jyothi nagar, Karimnagar, TS, changed my name as THOTA RAJENDHER, S/o. THOTA LAXMAN RAO
NT-324474

★I KOORA SUNEETHA, D/o. KOORA BALARAJAIAH, R/o.2-10-1487, Jyothi nagar, karimnagar, TS, changed my name as THOTA SUNITHA, W/o. THOTA RAJENDHER
NT-324474

★I, NARA SREENIVAS, S/o. NARA BHOOMAIAH, R/o. 2-10-1717, Chaitanya-puri, Karimnagar, TS. changed my name as NARA SRINIVAS, S/o. NARA BHOOMAIAH
NT-324474

★I, MADOORI VENKATESHWARLU, S/o. RAJA PAPAIAH, R/o. 2-9-71, Grain Market Road, Jam-mikunta, Karimnagar, TS, changed my name as MADURI VENKATESHWARLU, S/o. RAJA PAPAIAH
NT-324474

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

# దున్నకుండా మక్కసాగు

- జీరో టిల్లేజ్ పద్ధతిపై ఆసక్తి
- పెట్టుబడి తక్కువ.. మెరుగైన ఆదాయం
- తగ్గనున్న ఎరువుల వినియోగం
- హుజూరాబాద్ మండలంలో అధికంగా సాగు



కాట్రపల్లిలో జీరో టిల్లేజ్ పద్ధతిలో సాగు చేసిన మక్క

హుజూరాబాద్ టౌన్, డిసెంబర్ 18 : వానకాలంలో వరి పండించి యాసంగిలో మక్క వేసే రైతులు జీరో టిల్లేజ్ (దుక్కు దున్న కుండా మక్కసాగు) ద్వారా సాగు చేస్తూ అధిక దిగుబడులు సాధిస్తున్నారు. హుజురాబాద్ మండలంలో అనేక మంది రైతులు ఇదే పద్ధతిని పాటిస్తున్నారు. సాంప్రదాయ పద్ధతిలో మక్క సాగు చేయడం వల్ల ఖర్చు తక్కువ కావడంతోపాటు అధిక లాభాలు పొందే అవకాశం ఉన్నదని అధికారులు సూచిస్తున్నారు.

### జీరో టిల్లేజ్ పద్ధతిలో సాగు ఇలా..

జీరో టిల్లేజ్ పద్ధతిలో మక్క సాగు చేసుకోవడానికి నవంబర్, డిసెంబర్ నెలలు అనుకూలం. ఎకరానికి 8 కిలోల విత్తనం అవసరమవుతుంది. వరి కోసిన తర్వాత నేలలో తగినంత తేమ లేనట్లయితే తేలికపాటి తడి ఇచ్చి మక్క విత్తుకోవాలి. తాడును ఉపయోగించి లేదా విత్తనం వేసే యంత్రంతో వరుస వరుసకు మధ్య 60 సెంటీ మీటర్లు, మొక్కకు మొక్కకు మధ్య 20 సెంటీమీటర్లు ఉండేలా చూసుకోవాలి. ఈ పద్ధతిలో కలుపు నివారణ అతి ముఖ్యమైనది. విత్తిన తర్వాత 24 గంటల నుంచి 42 గంటల వ్యవధిలో ఎకరానికి కేజీ అట్రాజిన్ 50 శాతం మందు వాడితే కలుపు తగ్గించవచ్చు. ఎకరానికి లీటరు పెరాక్సైడ్ మందు 200 లీటర్ల నీటిలో వాడితే వరి కొయ్యలు ఇగురు పెట్టకుండా నివారించవచ్చు.

### ఎరువుల యాజమాన్యం

ఎకరానికి 160–180 కిలోల యూరియా, 50 కిలోల పొటాష్, 50 కిలోల డీఏపీ(దుక్కి మందు) వేసుకోవచ్చు. విత్తనం విత్తేటప్పుడు ఎకరానికి 40 కిలోల యూరియా, 60 కిలోల డీఏపీ, 80 కిలోల పొటాష్ వాడాలి. మక్క విత్తిన 20 నుంచి 25 రోజులకు 40 కిలోల యూరియా, 25 నుంచి 40 రోజులు చివరగా మిగిలిన యూరియా వేసుకోవాలి. పూత దశలో 25 కిలోల పొటాష్ వేసుకుంటే మంచి దిగుబడి వస్తుంది. మక్కలో వచ్చే కత్తెర పురుగును నివారించేందుకు యాజమాన్య పద్ధతులు పాటించాలి.

### సమయం, డబ్బు ఆదా



దుక్కిదున్నకుండా మక్క సాగు చేసే జీరో టిల్లేజ్ పద్ధతి చాలా మంచిది. దీనిద్వారా రైతులకు ఖర్చులు తగ్గడంతోపాటు సమయం కూడా ఆదా అవుతుంది. ఈ పద్ధతిలో సాగు చేయడం వల్ల దిగుబడి కూడా పెరుగుతుంది. ఎరువుల వినియోగం చాలా వరకు తగ్గుతుంది. చాలా మంది రైతులకు దీని గురించి అవగాహన లేకపోవడంతో పెట్టుబడులు ఎక్కువ పెట్టి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. జీరో టిల్లేజ్‌పై అధికారులు రైతులకు విస్తృతంగా అవగాహన కల్పిస్తే బాగుంటుంది.

*- భూసారపు అంజయ్య, రైతు, హుజూరాబాద్*

### రైతులకు మేలు



రైతులు వరి సాగు తర్వాత జీరో టిల్లేజ్ ద్వారా మక్క సాగు చేయడం వల్ల ఎంతో మేలు జరుగుతుంది. సరైన యాజమాన్య పద్ధతులు పాటించి ఖర్చు తగ్గించుకుని అధిక ఆదాయం పొందేందుకు అవకాశం ఉంటుంది. ఇప్పటికే పలువురు రైతులు మండల వ్యాప్తంగా దీనిని అనుసరిస్తున్నారు. భవిష్యత్తులో జీరో టిల్లేజ్ పద్ధతిలో పెద్ద ఎత్తున సాగు చేసేందుకు రైతులకు పూర్తి స్థాయి అవగాహన కల్పిస్తాం.

*- సీహెచ్ సునీల్,*
*వ్యవసాయశాఖ అధికారి, హుజూరాబాద్*



అంబేద్కర్ సచివాలయంలో ప్రమాణ స్వీకారానికి ముందు పూజలు చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

## మంత్రి పొన్నం బాధ్యతల స్వీకరణ

కార్పొరేషన్, డిసెంబర్ 18: రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం హైదరాబాద్‌లోని బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు కార్యాలయంలో వేద పండితులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆర్టీసీ, రవాణాశాఖలకు సంబంధించిన మూడు ఫైళ్లపై సంతకం చేశారు. ఈ సందర్భంగా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ముఖ్య కార్యదర్శులు బుర్రా వెంకటేశం, వాణీప్రసాద్ , టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ అభినందనలు తెలిపారు.

## భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించాలి



సమావేశానికి హాజరైన రైతులనుద్దేశించి మాట్లాడుతున్న కరీంనగర్ రీజినల్ మేనేజర్ ఎం బాలమురుగన్

హుజూరాబాద్‌టౌన్, డిసెంబర్ 18: పంటల సాగుకు ముందు రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించాలని స్పీక్ అండ్ గ్రీన్ స్టార్ ఫర్టిలైజర్స్ కంపెనీ కరీంనగర్ రీజినల్ మేనేజర్ ఎం బాల మురుగన్ తెలిపారు. హుజూరాబాద్ పట్టణంలోని బీఎస్ఆర్ గార్డెన్‌లో స్పీక్ అండ్ గ్రీన్ స్టార్ ఫర్టిలైజర్స్ కంపెనీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి రైతుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతులకు భూసార పరీక్షలు, ఎరువుల ప్రాముఖ్యత, మొక్కల్లో పోషకాల లోపాలు వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో 400 మందికిపైగా రైతులు పాల్గొన్నారు. పాల్గొన్న వారికి జ్యూట్ బ్యాగ్స్, టవల్స్, 2024 క్యాలెండర్స్ కంపెనీ ప్రతినిధులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కరీంనగర్ రీజినల్ మేనేజర్‌తోపాటు డాక్టర్ సురేశ్ (స్పిక్ ఎండీ, మేనేజర్) ఫీల్డ్ పీవో ప్రతినిధులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు చర్యలు

- ఈ యేడాది జిల్లాలో 58 కేసులు నమోదు చేశాం
- డీ- అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయబోతున్నాం
- రాజన్న సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్



ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల తెలంగాణ చౌక్, డిసెంబర్ 18: డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు పోలీస్ శాఖ పటిష్ట చర్యలు తీసుకుంటున్నదని రాజన్న సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్ స్పష్టం చేశారు. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా ప్రతి ఠాణా పరిధిలో ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. స్కూల్స్, కాలేజీల్లో యాంటీ డ్రగ్ క్లబ్స్ ఏర్పాటు చేసి విద్యార్థులు, యువతను చైతన్యవంతం చేశామని పేర్కొన్నారు. అలాగే మాదకద్రవ్యాలకు అలవాటు పడ్డ వారిని సన్మార్గంలో నడిపేందుకు డీ– అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయబోతున్నామని, ఇందులో సైకాలజిస్టు, సైకియాట్రిస్టు డాక్టర్స్‌తో కౌన్సెలింగ్ ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కౌన్సెలింగ్ నమోదు కోసం స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ రవి కుమార్ 87126–56410, స్పెషల్ బ్రాంచ్ సీఐ అనిల్ కుమార్ 87126–56411కి కాల్ చేయాలని సూచించారు. జిల్లా పరిధిలో గంజాయి, గుట్కాతో పాటు ఇతర మత్తు పదార్థాలకు యువత బానిసలు కాకుండా కాపాడుకుందామని, మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ ఏడాదిలో జిల్లా వ్యాప్తంగా గంజాయికి సంబంధించి 58 కేసులు నమోదు కాగా, ఇందులో 127మందిని అరెస్టు చేశామని, వారి నుంచి 70.674 కేజీల గంజాయిని సీజ్ చేసినట్లు తెలిపారు. ఇందులో 105మందికి జైలు శిక్ష పడేలా కృషి చేసినట్లు వెల్లడించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయాలు, రవాణాకు పాల్పడినట్లుగా ప్రజలకు సమాచారం అందితే డయల్ 100/ 63039–22572 కి కాల్ చేసి తెలియజేయాలని సూచించారు.

## జిల్లాలో పలువురు నాయబ్ తహసీల్దార్ల బదిలీ

జగిత్యాల కలెక్టరేట్, డిసెంబర్ 18: జిల్లాలో పలువురు నాయబ్ తహసీల్దార్లను బదిలీ చేస్తూ కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. జగిత్యాల ఆర్డీవో కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న నాయబ్ తహసీల్దార్ ఎల్. తిరుపతిని గొల్లపల్లికి, పెగడపల్లి నాయబ్ తహసీల్దార్ బొమ్మకంటి శ్రీనివాస్‌ను ధర్మపురి ఎపిక్ డీటీగా, ధర్మపురి ఎపిక్ డీటీ అనిల్ కుమార్‌ను ఎండపెల్లి డీటీగా, కలెక్టరేట్‌లోని ఎపిక్ డీటీ ఎం కిరణ్‌కుమార్‌ను ఇబ్రహీంపట్నం డీటీగా, రాయికల్ డీటీ జీ సుమన్‌ను ధర్మపురి డీటీగా, ధర్మపురి డీటీ కే గణేశ్‌ను రాయికల్ డీటీగా, గొల్లపెల్లి డీటీ కే గంగాధర్‌ను వెల్గటూర్ డీటీగా, ప్రభుత్వ విప్ పేషీలో పనిచేస్తున్న విష్ణువర్ధన్‌ను పెగడపల్లి డీటీగా, మెట్‌పల్లి ఎంఎల్ఎస్ పాయింట్ డీటీ జి. ఆనంద్‌ను మేడిపల్లి డీటీగా బదిలీ చేశారు.